


Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

బుధవారం, 12 జూన్ 2024 , పేజీలు : 02



# సమాజం ఎటు పోతుంది

## అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న విషయమై నిలదీసినందుకు

# కుల బహిష్కరణ నా?

- బిచ్కుంద మండల కేంద్రంలో ఇద్దరు మున్నూరు కాపు సోదరుల కుల బహిష్కరణ.
- మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం నిర్మాణానికి వారు డిమాండ్ చేసినంత రుసుము చెల్లించడం లేదన్న నిపంతో ఈ ఘూటుకం.
- గత 2023 సంవత్సర ప్రారంభం నుండి ఈ చెల్లింపుల వేధింపుల ఒత్తిడీలు.
- ఏ నిబంధనల ప్రకారం వసూలు చేస్తున్నారు. ఎంతమంది దగ్గర వసూలు చేశారు. ఎన్ని బిల్లు బుక్కులు మెయింటైన్ చేశారు. ఎంత మొత్తం డబ్బు నిలువ జమైంది అని ప్రశ్నించినందుకే ఈ ఘూతుకం.
- అర్ధరాత్రుల వరకు ఈ నెల 9న వేధింపులు. అవసరమైతే కుల సభ్యుల్లోని యువకుల చేత నానా హంగామా సృష్టించిన వైనం.
- సదరు మున్నూరు కాపు పడిలో లక్షలాది రూపాయల నిలువలు వడ్డీ వ్యాపారాలు.
- ప్రశ్నించినందుకు శుభ అశుభ కార్యక్రమాలకు రాకుండా చూడాలని హుకుం.
- అవసరమైతే అన్ని విధాలా అనైతిక చర్యలకు సిద్ధం కావాలని ఆదేశం..
- ఈ విషయమై స్థానిక ఎస్సై మోహన్ రెడ్డి వివరణ కోసం వెళ్లిన పక్షంలో విధి నిర్వహణ వీధిలో భాగంగా అందుబాటులో లేకుండా పోయారు.

**బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 11**

సభ్య సమాజం ఒకవైపు పలు టెక్నిక్ రంగాల ఊపులతో, ఆధునికతతో కొత్త పుంతలు తొక్కుకుంటూ ముందుకు వెళుతున్న పక్షంలో, కుల సంఘాల ముసుగులో కొందరు అక్రమార్కులు తమ మనుగడ ఉనికిని కాపాడుకునే పనిలో భాగంగా, ఏకంగా బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక హనుమాన్ మందిర్ అందుబాటులో ఉన్నప్పటికీ పాతది కూల్చివేసి కొత్తది నిర్మిస్తామంటూ చెప్పుకొని ప్రజలందరికీ భాగస్వామ్యం తీసుకొని తల కొద్ది ఆర్థిక సహాయంతో పరిస్థితులను ముందుకు నెట్టుకు రావాల్సింది పోయి, కొందరు మున్నూరు కాపు అక్రమార్క సోదరులు తమ వక్రబుద్ధి పోనిచ్చుకొని స్థితిలో లేని చందంగా ఏకంగా మందిర నిర్మాణాల పేరుతో గతంలో ఎన్నడు కని విని ఎరుగని వైనంలా కేవలం మున్నూరు కాపు కుటుంబ సభ్యులే అది కూడా తాము చేదోడు వాదోడుగా ఒకరికొకరు పరస్పర సహాయ సహకారాలకు అందించుకునే విధంగా ఏర్పాటు చేసుకున్న కుల సంఘాలని టార్గెట్ చేయడం పరిశీలించదగ్గ విషయం. పూర్తి వివరాల్లోకి వెళితే బిచ్కుంద మండల కేంద్రంలోని స్థానిక రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం పడి లో సుమారు 70 కుటుంబాల పైచిలుకు సభ్యులు ఒక కుల వ్యవస్థను ఏర్పాటు చేసుకొని సుమారుగా 35 నుండి 40 సంవత్సరాల నుండి కొనసాగుతున్న తరుణంలో సదరు అక్రమార్కులు గ్రామ పెద్దలుగా చెప్పుకోబడే ప్రముఖ వ్యక్తుల అయినటువంటి ప్రముఖ రాజకీయ నాయకులు మల్లికార్జున కమల్ కిషోర్, సద్గురు సోమలింగ శివ చార్య స్వామీజీ మహారాజుల పేర్లు చెప్పుకొని వాళ్ల ఆదేశాల మేరకే ఒక్కొక్క సభ్యుడికి ఎకరానికి ముక్కు పిండిగా 1100 రూపాయల రుసుములు చెల్లించాల్సిందేనంటూ గత 2023 సంవత్సరం ప్రారంభంలోనే అనధికారిక హుకుం జారీ చేశారు. ఆ తర్వాత జూన్ మృగశిర కార్తి

2

# సమస్యలకు నిలయాలు సర్కారు బడులు

- అరకొర వసతులతో జిల్లాలో నేడు తెరుచుకోనున్న బడులు
- నేడే పాఠశాలలు పునః ప్రారంభం



2

**కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 11**

ప్రైవేట్ బడులకు తీసిపోలేని విధంగా మన ఊరు మన బడి పథకం కింద కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామని గత ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను విడుదల చేసిన పనులు మాత్రం పూర్తి కాలేదు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 1,106 ఉన్నాయి. సగం వరకు పాఠశాలలు అరకొర వసతులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నిత్యం అవస్తలు పడుతున్నారు. ఈ విద్యాసంవత్సరంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో కనీన మరమ్మత్తులు, కనీస సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి పాఠశాలకు నిధులను కేటాయించింది. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టాలని భావించిన ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికలు రావడంతో పనులు పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు ఎన్నికల విధుల్లో పాల్గొనడంతో పనులు పూర్తి స్థాయిలో కాలేదు. ఇంకా పనులు చేయాల్సిన పాఠశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతామని ప్రజా ప్రతినిధులు ప్రతి యేటా చెప్తున్నారు. ఆచరణలో మాత్రం నెరవేరదు లేదు. ప్రతి యేటా విద్యా సంవత్సరం ప్రారంభంలో అరకొర వసతుల మధ్యనే పాఠశాలలను తెరుచుతున్నారు. విద్యార్థులు అవే అవస్థలు పడుతూ పాఠశాలలకు వెళ్లుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నా, అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు తగినట్లుగా ఉపాధ్యాయులు ఉండడం లేదు. విద్యార్థులు లేని పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఎక్కువగా ఉంటున్నారు. పాఠశాలల్లో అటెండర్, నైట్ వాచ్మెన్లు ఉండదు

# సిలిండర్ల పంపిణీలో నిలువు దోపిడి

**రామారెడ్డి, జూన్ 11, సూర్యా మేజర్ న్యూస్**

పంపిణీలో నిలువు దోపిడీ చేస్తున్నారనిచీ ఖాళీ సిలిండర్ల పంపిణీ కహానీలు చెబుతున్న నిర్వాహకులు, కిరాణ షాపుల నిర్వాహకులు వినియోగదారున్ని నిలువ దోపిడి చేస్తున్నారని సిఆర్ఓ భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇసాయిపేట నరేష్ ఒక ప్రకటనలోమండిపడ్డారు. కామారెడ్డి జిల్లాలోని భారీ మోసాలు తప్పడం లేదు ? ఎటు చుసిన, ఎటు వెళ్లిన అడుగడుగున మోసం! ఎప్పుడు తమ తమ పనిలో నిమగ్నమై ఉండే ప్రజల జీవితాలతో చలగాట మాడుతు అందిన కాడికి దోచుకుంటున్నారు. అమాయకుల ను చూసి అనేక మోసలకు పాల్పడుతున్నారు. అయితే అన్ని మోసాలు వేరు, మన కండ్లు ముందే ఈ మోసం గురించి తెలిస్తే కచ్చితంగా మేల్కొనక తప్పదు. మీరు గ్యాస్ సిలిండర్ బుకింగ్ చేశారా ! అయితే మీ ఇంటికి గ్యాస్ సిలిండర్ వచ్చిందా ! ఒక్కసారి ఆ సిలిండర్ ను స్వయంగా మిరే ఎత్తి చూడండి బరువుగానే ఉందా ! అయితే

2



# సమాజం ఎటు పోతుంది

( మొదటి పేజీ తరువాయి )

ప్రారంభం అయ్యే దశలో మున్నూరు కాపులైన రైతులుగా చెప్పుకోబడే కుటుంబాలకు కుల సంఘం సమావేశం ఎప్పటి మాదిరిగానే ఉందంటూ పోగుచేసి తాము నిర్దేశించిన రుసుము చెల్లించకుంటే తొలి ఏకాదశి ప్రారంభంలో నిర్వహించుకుని గ్రామ దేవతల ఊర పండుగ కార్యక్రమంలో భాగస్వామ్యం కానివ్వమని మరి ఇంకా నిర్లక్ష్యం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామంటూ కుల పెద్దతో పాటు మరికొందరు అక్రమార్కులకు పాల్పడే మున్నూరు కాపు సోదరులు తెరవ వెనుక నుండి ఒత్తిడిలు సాగించడం గమనించదగ్గ విషయం. అయినా సరే అని వారు గురి చేసే ఒత్తిడిలకు తాలూకా ఈ అన్యాయ కార్యకలాపాలను ఎదిరిస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో తాజాగా 2024 జూన్ 9న కుల సంఘం పడి సభ్యుల సమావేశం నిర్వహిస్తున్నామంటూ ఆగమేఘాల మీద సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇదే విషయాన్ని గుచ్చి గుచ్చి ఒత్తిడి చేయడంతో చివరి శ్వాస ఉన్నంతవరకు పోరాడే దిశగా ఒకరిద్దరు కుల సభ్యులు వసూళ్లకు పాల్పడే వారి ఒత్తిడిలకు తలగక పోవడంతో చేసేదేమి లేని నిస్సహాయ స్థితిలో కుల సభ్యుల వారీగా సంఘంలో జమ ఉన్నటువంటి సుమారు ఐదు లక్షల పై మేర నిధులను తాము తమకు అనుకూలంగా ఉన్నవారికి రుణాల రూపంలో అందించేసి సమావేశం ముగింపు చివరి దశలో కొంతమంది కుల సభ్యులైనటువంటి యువకులను తప్పుదోవ పట్టించే తరహాలో రెచ్చగొట్టి చర్యలకు పూనుకోవడం గమనించదగ్గ విషయం. ఈ విషయమై మరుసటి రోజు నుండి రెండు రోజుల వరకు వారు తీసుకున్న నిర్ణయానికి ఏమైనా మార్పులు చేస్తారో నన్ను ఆశతో ఎదురుచూస్తున్న పక్షంలో మందిర నిర్మాణానికి చెందాకు సహకరించాలని వారిలో ఒకరైన సూర్య మేజర్ న్యూస్ బిచ్కుంద ప్రతినిధి వద్ద కుల సంఘంలో శుభకార్యాలకు వినియోగించే సుమారు 15 లక్షల రూపాయల వంట సామాగ్రిని మాయ మాటలు చెప్పి తీసుకుపోయి అనంతరం చేతులు దులుపుకున్న విషయం బాధాకరం. అంతేకాకుండా మీరు ఈ హనుమాన్ మందిర్ నిర్మాణానికి బిచ్కుంద మేజర్ గ్రామపంచాయతీ గ్రామంలో అన్ని కుల సంఘాల ద్వారా సేకరించాల్సింది పోయి కేవలం పోటీ మున్నూరు కాపు సభ్యులని టార్గెట్ చేసి పైసాచిక ఆనందం పొందడం ఏంటన్న వాదనతో ఈ విషయమై స్థానిక ఎస్సై మోహన్ రెడ్డికి విషయాన్ని తెలియజేసి పొందుదామని స్థానిక పోలీస్ స్టేషన్లో సుమారు గంట వరకు వేసి చూసే ధోరణిలో ఉన్నప్పటికీ ఆయన వీధి నిర్వహణలో భాగంగా బయటకు వెళ్లినట్లు సహచర పోలీసు సిబ్బంది వర్గాలు తెలియజేయడంతో వెలుగు వెలుగ తిరగడం గమనించదగ్గ విషయం. ఈ అక్రమ వసూళ్ల వ్యవహారంలో వారు అంతగా పట్టిపీడించే తరహాలో రాక్షస ఆనందం పొందడంలో మతులము ఏంటో అంతుచిక్కని విషయం వీరికి ఏమైనా ఎంత మేరా టార్గెట్ పూర్తి చేస్తే అంతమిర డబ్బులకు ఏమైనా కమిషన్లు మాట్లాడుకొని, ఇలాంటి ఇల్లీగల్ పనులకు పూనుకుంటున్నారా లేక వారు తమ స్వార్థం ముసుగులో టార్గెట్ చేస్తున్న వ్యక్తులే తమ టార్గెట్గా చేసుకుంటూ సభ్య సమాజం తలదించుకునే చర్యలకు కోరుకుంటున్నారు విచారించాల్సి నా దగ్గర విషయం ఇలా చెప్పుకుంటూ పోతే వారు చేసిన అక్రమాలు వారి జీవితంలో సంవత్సరంలో ఎంత మేర అక్రమాలు సృష్టించారో రోజువారి కథనం ద్వారా వెల్లడయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ విషయంలో మండల స్థాయి నుండి డివిజన్ స్థాయి ఆపై జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి మున్నూరు కాపు సంఘాల సభ్యులు కలుగ చేసుకుని సదరు ఘాతుకాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి సభ్య సమాజంలో నుండి వెలివేసి చర్యలకు పూనుకోవాలన్న వాదనలు వినవస్తున్నాయి. అంతేకాకుండా ఒకవేళ మున్నూరు కాపు సంఘాల నుండి ఎలాంటి చర్యలు వచ్చిన రాకపోయినా మండల స్థాయి పోలీసు అధికారుల నుండి సర్కిల్ స్థాయి ఆపై డివిజనల్ స్థాయి ఆపై జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారులు మొదలుకొని రాష్ట్ర డిజిపి స్థాయి వరకు సమగ్రంగా విచారణ చేపట్టి ఇలాంటి వ్యక్తులను సభ్య సమాజానికి దూరంగా ఉండే విధంగా వెలివేసి సమాజాన్ని గౌరవించే తరహాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సిలిండర్ల పంపిణీలో నిలువు దోపిడి

( మొదటి పేజీ తరువాయి )

పర్వాలేదు అనుకోండి అందులోను మోసం ఉందండోయ్ ( 14.5 ) కిలోల గ్యాస్ సిలిండర్లో కేవలం (10 )నుండి (12 ) కిలోల గ్యాస్ మాత్రమే నింపి పంపిణీ చేస్తున్నారు. అంతే కాదండీ ఏకంగా ఖాళీ సిలిండర్ లను సరఫరా చేస్తున్నారు, ఇది నిజమండి డి! మీరు ఒక్కసారి మీ సిలిండర్ పరీక్షించి తీసుకోండి అయితే ఇలాంటి ఘటనలు జిల్లాలోని ప్రతిచోట జరుగుతుంది . వినియోగదారులు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు . కిరాణాం దుకాణాలలో గ్యాస్ కొనుగోలు చేసి వినియోగ దారులు మోసపోతున్నారు. కిరాణా వార్తగా యజమానులు మోసం చేస్తున్నారు . కూల్ డ్రింక్ లు ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. అలాగే ఇంట్లో వాడుకునే నిత్యా వసర సరకులు నాణ్యత లేనివి విక్రయి స్తున్నారు. వినియోగదారులు వస్తువులు కొనే ముందు ఒక్కటికి రెండు సార్లు చూసుకొని కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారి తనిఖీలు కొనసాగించాలని అన్నారు.

## పాఠశాల పనులు తొందరగ పూర్తిచేయాలి

**కలెక్టర్ జి తిష్ వి పాటిల్**

లింగంపేట్, జూన్ 11, సూర్య మేజర్ న్యూస్

అమ్మ ఆదర్శ పాఠశాలలోని మైనర్ మరమ్మతు పనులు తొందరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి తిష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఆయన లింగంపేట్ మండలం లోని శెట్పల్లి సంగారెడ్డి అమ్మ ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. శిధిలావస్థలో ఉన్న తరగతి గది ఇటీవల కుర్సిన వర్షాలకు కూలిపోయిన దానిని పరిశీలించారు. మిగిలిన రెండు తరగతి గదులకు వెంటనే పాఠశాల ప్రారంభంలోగ డాంబర్ షీట్ ను వేయాలని అన్నారు. మిగిలిన రెండు తరగతి గదులకు స్లాబ్ తీసివేసి జిఐ షీట్ వేయాలని పేర్కొన్నారు. శిథిలవస్థలో ఉన్న మిగిత తరగతి గదులను కూల్చి వేయాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి సభ్యులు పాఠశాల పనులను తొందరగా పూర్తి చేయించాలన్నారు. వీరి వెంట నీటిపారుదల శాఖ డిఈ వెంకటేశ్వర్లు, ఏఈ కన్నయ్య రాజు, విద్యాధికారి రామస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషయ్య, గ్రామ ఎంపీటీసీ ఇందిరా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.



# సమస్యలకు నిలయాలు సర్కారు బడులు

( మొదటి పేజీ తరువాయి )

లేదు. మండల విద్యాశాఖాధికారుల కొరత, డిప్యూటీ డిఈవోల కొరత వంటి సమస్యతలతో పాఠశాలల్లో ఉండాల్సిన కనీస వసతులైన నీటి విద్యుత్, మరుగుదొడ్లు, పాఠశాల ప్రహరీ గోడలు, విద్యార్థులకు సరిపడా తరగతి గదుల కొరత, ఉపాధ్యాయుల కొరతవంటి అసౌకర్యాల మధ్య పాఠశాలలు పునః ప్రారంభం బుధవారం అవుతున్నాయి. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కొరత, మరికొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో పాఠశాలలు తెరుచుకుంటున్నాయి. పేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే, మధ్య తరగతి, ధనిక వర్గాల పిల్లలు మాత్రం ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్నారు. విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు వంటి సౌకర్యాలును ప్రభుత్వం కల్పిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వర్గాల పిల్లలు చదినే విధంగా ప్రభుత్వం బడిబాట కార్యక్రమాలను ప్రతి సంవత్సరం పాఠశాలల ప్రారంభం కంటే ముందు ఉపాధ్యాయులు, సిబ్బంధితో కలిసి పట్టణాలు, పల్లెల్లో తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పుతున్నారు. ఇది మొక్కుబడి తంతుగానే కొనసాగుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేద నిధులు కేటాయించి, ప్రైవేట్ బడుల కంటే ఎక్కువ సౌకర్యాలను, వసతులు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తేనే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపే అవకాశు ఉంది. కామారెడ్డి జిల్లాలో 110 పాఠశాలలు గత సంవత్సరం మూతబడి ఉన్నాయి. ఉపాధ్యాయులు లేరనే సాకుతో పాటు, విద్యార్థులు తక్కువగా ఉ



న్నాడనే నెపంతో పాఠశాలలు మూసివేశారు. ఈ విద్యా సంవత్సరం మూసివేసిన పాఠశాలలను సైతం తెలిపిస్తామని ప్రభుత్వం చెప్పినా, ఆచరణలో మాత్రం రూపు దాల్చ లేదనడానికి కామారెడ్డి పట్టణ పరిధిలోని ఇబ్బిపూర్ ప్రాథమికోన్నత పాఠశాలే నిదర్శనం. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం రామలక్ష్మణ్పల్లిలో ప్రాథమిక పాఠశాల వర్షం వస్తే ఉరుస్తూ శిథిలావస్థలో ఉంది. ఇలాంటి పాఠశాలలు జిల్లాలో 182 ఉన్నాయి, మరికొన్ని పాఠశాలలు మనఊరు- మనబడి కింద మరమ్మత్తులు చేపట్టినా పూర్తి స్థాయిలో బిల్లులు రాక అసంపూర్తిగానే మిగిలాయి. కామారెడ్డి జిల్లాలో మునఊరు- మనబడి కింద రూ. 20 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు ఇంకా చెల్లించాల్సి ఉంది. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మరమ్మత్తులు చేపట్టిన పాఠశాలలకు మరోరూ. 3 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు ప్రభుత్వం చెల్లించాల్సి ఉంది. ఇలాంటి అసౌకర్యాల మధ్య బుధవారం నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. విద్యార్థులు బట పట్టకున్నారు. విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందించేదుకు అధికారులు, ఏర్పాట్లు పూర్తి చేశారు.

## గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు:

**ఎస్సై సాయికుమార్**

బిక్కనూర్, జూన్ 11, సూర్యా మేజర్ న్యూస్

గోవులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై సాయి కుమార్ హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్ర శివారులోని 44వ జాతీయ రహదారిపై టోల్ ప్లాజా వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. బక్రీద్ పండుగ నేపథ్యంలో పెద్ద ఎత్తున గోవులు తరలుతాయనే ఉద్దేశంతో టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి దొంగ చాటున ఎవరైనా గోవులను తరలిస్తున్నట్లు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.